

**2**

## ప్రభుత్వ ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణీ




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

శనివారం 15 జూన్ 2024 పేజీలు 8




# 'ఆసరా' కోసం ఎదురుచూపులు

### - ఓపెన్ కానీ వెబ్‌సైట్

### - నెలల తరబడి కొత్త పెన్షన్ల కోసం పడిగాపులు

**నిజామాబాద్ జూన్ 14:** వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీతకార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా పెన్షన్ అందిస్తూ గత ప్రభుత్వం ఆసరా పథకానికి శ్రీకారం చుట్టింది. ఆయా వర్గాలకు ప్రతినెలా ఇస్తున్న డబ్బులతో వారు ఎవరిపై ఆధారపడకుండా జీవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసరా పెన్షన్లను పెంచడమే కాకుండా ప్రతినెలా ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నట్లుగా పెన్షన్ డబ్బులను ఒకటో తారీఖునుంచి రెండు, మూడురోజులు అటు ఇటుగా ఇస్తామని చెప్పింది. పార్లమెంట్ ఎన్నికల వరకు మొదటి వారంలోనే పెన్షన్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. ఈనెల (జూన్-15) 15వ తేదీ వచ్చినా ఇప్పటి వరకు వారికి ఆసరా పెన్షన్ డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయలేదు. దీంతో ఆసరా డబ్బులపైనే ఆధారపడి జీవిస్తున్న ఎంతో మంది లబ్ధిదారులు పెన్షన్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. మొన్నటి వరకు ఒకటి నుంచి ఐదో తేదీలోపు పెన్షన్ డబ్బులు వేశారు కదా ఇప్పుడు ఎందుకు వేయడం లేదని నిట్టూరుస్తున్నారు. జిల్లాలో 1,37,709 మంది ఆసరా లబ్ధిదారులున్నారు. వీరిలో వృద్ధాప్య పింఛన్లు 56,510, వితంతు పెన్షన్లను 37,991, దివ్యాంగులు 23,429, నేత కార్మికులు 2,813 మంది ఆసరా పెన్షన్ పొందుతున్నారు. గీతకార్మికులు 3,850, బీడీ కార్మికులు 9,.582, ఒంటరి మహిళలు 3,481, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు 53 మంది నెలనెలా పెన్షన్లను పొందుతున్నారు. వీరంతా పెన్షన్ డబ్బుల కోసం వారి సమీపంలోని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, తహసీల్దార్ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. పెన్షన్ డబ్బులు వస్తేనే ఇల్లు గడుస్తుందని, పెన్షన్ రాకుంటే తమ పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆసరా పెన్షన్లను ప్రతి నెలా ఒకటో తారీఖున ఇవ్వాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ మొత్తాన్ని పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పెన్షన్ల వయోపరిమితి వయస్సును 57 ఏళ్లకు తగ్గిస్తున్నామని ప్రకటించింది. కొద్దిరోజులు ఆన్‌లైన్‌లో అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. వాటిని పరిశీలించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులైన వారిని ఎంపిక చేసి పెట్టారు.

# జోరుగా ఇసుక దందా

నిజామాబాద్ జూన్ 14: మండలంలో పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరుగుతుండగా.. మరోపక్క జోరుగా ఫిల్టర్ ఇసుక దందా నడుస్తోంది. ఈ మండలం అక్రమాలకు నిలయంగా మారుతోంది. మండలంలోని పలు గ్రామాలలో మట్టి, ఇసుక దందా చేసేవారు చాలా మంది ఉన్నారు. ఈ గ్రామాల పరిధిలో 99వ ప్యాకేజీ కాలువ ఉండటంతో మట్టి సులభంగా లభిస్తోంది. తుంగభద్ర నది నుంచి మన ఇసుక వాహనంతో ప్రభుత్వమే ఇసుకను తరలిస్తున్నది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటం, తుంగభద్రలోకి కొద్దిగా నీటి ప్రవాహం రావడంతో మన ఇసుక వాహనాలు చాలా తగ్గిపోయాయి. ఇళ్ల నిర్మాణాలకు ఇసుక లభించక డిమాండ్ పెరిగింది. ఇసుకను ఫిల్టర్ చేసే ముఠాకు వరంగా మారింది.



# పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 14 :** 2024 25 సంవత్సరాల గాను పాఠశాల ప్రారంభోత్సవం కావడంతో ప్రైమరీ పాఠశాలలోని విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఎంపీపీ లోలపు రజిని, ఎంపీడీవో శ్రీనివాస్ లు చేపట్టారు. శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా విద్యా సంవత్సరంలో అడుగుపెడుతున్నటువంటి విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అన్ని రకాల వసూళ్లతో పాటు విద్యార్థులకు ఉత్తమైన విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, పిఆర్టియు మండల అధ్యక్షుడ, కార్యదర్శి సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన
## ఏతొండ రాజేందర్ నిజాంబాద్ పార్లమెంట్ తెలుగు యువత ఇంచార్జ్ నాయకులు

**కోటగిరి, జూన్ 14, ప్రజా జ్యోతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఏకైక వ్యక్తి నారా లోకేష్ అని నిజాంబాద్ పార్లమెంటు తెలుగు యువత ఇంచార్జ్ఏతొండ రాజేందర్ అన్నారు ఏపీ రాజకీయాలో 1985 నుంచి టీడీపీ మంగళగిరి గెలవకపోవడంతో నారా లోకేష్ తను మాత్రం పట్టు విడవని విక్రమార్కుడిగా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాగళం యాత్ర మొదలుపెట్టి ఏపీ మొత్తం తిరిగి తండ్రికి తగ్గ కొడుకుగా గెలవడం చరిత్రలో మర్చిపోలేని విజయంతో మంత్రిగా



ప్రమాణ స్వీకారం చేసినటువంటి నారా లోకేష్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన నిజాంబాద్ పార్లమెంట్ తెలుగు యువత ఇంచార్జ్ ఏతొండ రాజేందర్ లోకేష్ గారు ఎలక్షన్ కు ముందే ఏపీలో 160 స్థానాలు గెలుస్తామని పత్రిక మీడియా సమావేశంలో చెప్పిన మాటలు నూటికి నూరు శాతం నిజమవడంతో ఏపీలో ప్రజలుఅందరూ అన్న నందమూరి తారక రామారావు మనవడిగా పేరు పొందినటువంటి నారా లోకేష్ కు తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు.

# సీట్ చేసిన ఇసుకకు వేలం పాట

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 14 :** అక్రమంగా డంపింగ్ చేసినటువంటి ఇసుకను సీజ్ చేసిన వాటికి వేలంపాట నిర్వహిస్తున్నట్లు తాహసిల్దారు శ్రావణ్ కుమార్ తెలిపారు. రెంజల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో 15వ తేదీన శనివారం రోజున మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఇసుక వేలంపాట నిర్వహించినట్లు తాహ సిల్దార్ తెలిపారు. మండలంలోని నీలా, పేపర్ మిల్ గ్రామ శివారులో అక్రమంగా డంపింగ్ చేపట్టినటువంటి 50 ట్రాక్టర్లు ఇసుకను సీజ్ చేయడం జరిగిందని దానికి వేలంపాట నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

మండలంలోని సమస్త ప్రజలు వేలంపాటలో పాల్గొనవచ్చని తాసిల్దార్ పేర్కొన్నారు.

## పుస్తకాలు,యునిఫామ్స్ పంపిణీ చేసిన జడ్పి చైర్మెన్

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 14:** మండలంలోని చిన్నాపుర్,మామిడిపల్లి గ్రామాలలో జరిగిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పి చైర్మెన్ విఠల్ రావు హాజరయ్యారు. విద్యార్థిని,విద్యార్థులకు బుక్స్,స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పి చైర్మెన్ విఠల్ రావు మాట్లాడుతూ పెద్దలు పనికి,పిల్లలు బాడీకి అనే నినాదంతో గ్రామాలలో ఇంటింటికీ



తిరిగి అవగాహన కల్పించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠ శాలలో జరుగుతున్న పనులను పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, ఎంపిడిఓ క్రాంతి,ఎంపీఓ శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గొంతువాపు నివారణ టీకాలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 14:** మండలంలోని మదన్ పల్లి,మదన్ పల్లి క్యాంప్ గ్రామాలలో పశు వైద్య,పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో అవులక ు,గే దెలకు గొంతు వాపు,జబ్బు వాపు టీకాలను మండల పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ దేశ్ పాండే ఆధ్వర్యంలో టీకాలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి కిరణ్ దేశ్ పాండే మాట్లాడుతూ మండలంలో గొంతు వాపు,జబ్బ వాపు టీకాలు పశువైద్య కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. తొలకరి జల్లులు పడగానే పశువులకు వ్యాధులు వచ్చే ప్రమాదముందని అందుకని ముందుగా పశువులకు టీకాలు వేయించుకోవాలనిఅన్నారు .ఈకార్యక్రమంలోడాక్టర్ ఉమామ సహేర్, వీనిత,గంగజమున,అహ్మద్ పాషా,శ్రీనివాస్,పుష్ప,జైల్ సింగ్,సుధీర్ పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 14 : పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు రెంజల్ మండలంలోని కందకుర్తి శివారులో నమ్మదగ సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేయగా ఏడుగురు పేకాటరాయలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 23620 రూపాయల నగదును మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణీ



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 14 :-** నిజామాబాద్ జిల్లాకేంద్రం నుండి బోధన్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు 41135 నోట్ పుస్తకాలు శుక్రవారం మండల విద్యా వనరుల కార్యాలయానికి పంపిణీ చేసినట్లు మండల విద్యా శాఖాధికారి నాగ్ నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్,ఇక్బాల్,నగేష్,సిఆర్పిలు విజయ్,బాబు,శివానంద్ లు పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏకరూప దుస్తుల పంపిణీ



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 14 :-** ఐకేపీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మినార్ పల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని ఎపీఎం గంగారాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రభుత్వం మహిళా సాంఘాల ద్వార కుట్టించిన ఎకరూప దుస్తులతో మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్,సొసైటి చైర్మన్ రవీంద్ర బాబు,పంచాయతీ కార్యదర్శి ప్రణయ్, సీసీ సాయికుమార్, విఓఏ వెంకటేశ్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన బీజేపి నాయకులు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 14:**ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా బీజేపి నాయకులు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ కి వెళ్లి ఎమ్మెల్యే పైడికి ఘన స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పీర్సింగ్,మండల అధ్యక్షుడు సురేశ్,మాజీ వైస్ ఎంపీపీ అడెందర్,ఎంపీటీసీ ఒడ్డెన్న,మాజీ సర్పంచ్ శేఖర్,కలిగోట్ గంగాధర్,రమేష్, దర్మపతి,తదితరులు పాల్గొన్నారు